గురుకులాల్లో సమస్యలు పరిష్కరించాలి

- బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు శ్రావణ్ కుమార్

బుద్ధారం గురుకుల విద్యాలయాన్ని తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో శ్రీనివాసులు, బీఆర్‌ఎస్వీ నాయకులు

గోపాల్‌పేట, డిసెంబర్ 5: మండలం లోని బుద్ధారం గురుకులాన్ని గురువారం జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు, బీఆర్ ఎస్వీ నాయకులు తనిఖీ చేశారు. ముందు గా హాస్ట ల్‌తో స్టోర్ రూమ్, కూరగాయల గదిని పరి శీలించారు. ఈ సందర్భంగా బీ ఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు శ్రావణ్ కు మార్ మాట్లాడుతూ.. గురుకులం ఆవరణ లో పాములు, కుక్కలు సంచరిస్తున్నాయ న్నారు. సెప్టిక్ ట్యాంకు లీక్ అవుతుండడం తో దుర్వాసన వస్తుందని, కూరగాయలు పుచ్చిపోయి దాంట్లో పురుగులు కని పిస్తు న్నాయన్నారు. విద్యార్థులకు మెనూ ప్ర కారం భోజనం అందడం లేదన్నారు. అధి కారులు చొరవ తీసు కొని గురుకులంలో నెల కొన్న సమస్యలు పరిస్కరించాలని, వి ద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. కార్యక్ర మంలో బీఆర్‌ఎస్వీ జిల్లా ఇన్‌చార్జి శివయా దవ్, జిల్లా కోఆర్డినేటర్ హేమంత్, మం డల నాయకులు అమరేందర్, శివప్రసాద్, లక్ష్మణ్‌గౌడ్, నవాజ్, షరీఫ్, అఖిలేందర్, మన్సూర్, యాదగిరి, కార్తీక్ ఉన్నారు.

రేవల్లి కేజీబీవీ పరిశీలన

రేవల్లి, డిసెంబర్ 5: రేవల్లి కేజీబీవీని బీఆర్‌ఎస్ , బీఆర్‌ఎస్వీ నాయకులు గురు వారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్‌ఎస్పీ ఆదేశాల మేరకు రేవల్లి కేజీబీవీని బీఆర్‌ఎస్ ఆధ్వ ర్యంలో పరి శీలించి విద్యార్థినులతో సమ స్యలను అడిగి తెలుసుకున్నామన్నారు. కా ర్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు శివ, హేమంత్, శ్రావణ్‌కుమార్, అమరేందర్, శివ ప్రసాద్, లక్ష్మణ్‌గౌడ్, యాద గిరి. షరీ ప్, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడలకూ ప్రాధాన్యం

- వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన అదనపు కలెక్టర్

వనపర్తి టౌన్, డిసెంబర్ 5 : ప్రభుత్వం విద్యతోపాటు క్రీడలను ప్రాధాన్యత ఇ స్తుందని, క్రీడలు ఆడడం ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం పెంపొందుతుందని అ దనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పేర్కొన్నా రు. గురువారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ వసతి గృ హాల విద్యార్థుల జిల్లాస్థాయి క్రీడోత్సవా లను జిల్లా కేంద్రంలోని బాలుర కళాశాల క్రీడా ప్రాంగ ణంలో ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు వ్యాయామం, క్రీడలను దినచర్యలో భాగంగా సాధన చేయాల ని అదనపు కలె క్టర్ సంచిత్ గంగ్వార్ సూచించారు. సీఎం కప్ క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొనాల ని ప్రతిభ కనబర్చాలన్నారు. ఈ క్రీడల పా ల్గొనేందుకు ఆన్‌లైన్ పోర్ట ల్‌తో నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. 320 మంది విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబా ల్, పరుగుపందెం క్రీడా పోటీల్లో పాల్గొ న్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ అభి వృద్ధి అధికారి సుబ్బారెడ్డి, క్రీడల యువ జన శాఖ అధికారి సుధీర్‌రెడ్డి, డీపీఆర్‌వో సీతారాం, వార్డెన్లు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లతో పేదల కల సాకారం

పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయిం పుతో వారి సొంతింటి సాకారం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని అదనపు కలెక్టర్ సం చిత్ గంగ్వార్ అన్నారు. గురువారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగు లేటి శ్రీనివా స్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకం మొబైల్ యాప్‌ను వీసీ ద్వారా కలెక్టర్లతో కలిసి ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మా ట్లాడుతూ 10వేలతో ప్రారం భమైన ఇంది రమ్మ ఇళ్ల పథకం నేడు 5లక్షలకు చేరుకుం దన్నారు. ప్రతి పేదవాడి ఇంటి నిర్మాణా నికి రూ.5లక్షలు ఆర్థిక సహాయం చేస్తున్నా మని తొలిదశలో 4.50 లక్షల ఇండ్ల నిర్మా ణానికి పరిపాలన అనుమతి ఇచ్చినట్లు చెప్పారు. శుక్రవారం నుంచి లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల పథకానికి నమోదు చేసు కోవాలని చెప్పారు.

తిమ్మప్పస్వామిని దర్శించుకున్న విజిలెన్స్ డీజీపీ

గట్టు తిమ్మప్పస్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేస్తున్న విజిలెన్స్ డీజీపీ ప్రకాశ్‌రెడ్డి

అయిజ రూరల్, డిసెంబర్ 5 : కిష్టా పురం గ్రామ సమీపంలోని గట్టుపై వెలసిన శ్రీదేవీ భూదేవీ సమేతు డైన గట్టు తిమ్మప్ప స్వా మిని గురువారం విజిలెన్స్ డీజీపీ కొత్త కోట ప్రకా శ్‌రెడ్డి సుచరిత దంపతులు కు టుంబ సభ్యులతో కలిసి దర్శిం చుకున్నా రు. ఆలయ కమిటీ సభ్యులు వారిని పూర్ణ కుంభంతో స్వాగతం పలుకగా ఆలయం లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ డీజీపీ మాట్లాడు తూ గట్టు తిమ్మప్పస్వామి తమ ఇంటి ఇల వేల్పు అని అందుకే ప్రతి ఏడాది దర్శించు కోవ డానికి వస్తుంటానన్నారు. ఆయన వెంట ఆర్డీఎస్ ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మ న్ సీతారాంరెడ్డి, శాంతినగర్ సీఐ టాటా బాబు, మాజీ సర్పంచ్ సుంకన్న ఉన్నారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్ శ్యామ్‌సుందర్

అయిజ, డిసెంబర్ 5 : ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా ఎదగా లని రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ విద్యా క మిటీ చైర్మన్, శ్రీశైలం సత్రం చైర్మన్ శ్యామ్ సుందర్ పేర్కొన్నారు. గురువారం అయిజ పట్ట ణంలోని వాసవీ కన్యకాపర మేశ్వరి ఆ లయంలో పట్టణ ఆర్య వైశ్య సంఘం నూత న కమిటీ ప్రమా ణస్వీకారానికి ఆయన ముఖ్య అతి థిగా హాజరై మాట్లాడారు. ఆర్య వైశ్యులు సంఘటితంగా ఉంటూ వి ద్య, వైద్యం, వ్యాపార, వాణిజ్య, రాజ కీయ రంగాల్లో రాణించినప్పుడే అభివృద్ధి సా ధించాలన్నారు. అనంతరం పట్టణ ఆర్య వైశ్య సంఘం నూతన అధ్య క్షుడిగా ఓబ య్య శెట్టి, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, కోశాధికారిగా భరత్, గౌరవ అధ్య క్షుడిగా సంతో ష్‌కుమార్, ఉపా ధ్య క్షులుగా గౌరీ ప్రసాద్, రాంబాబు, రమేశ్, శేఖర్, రామ కృష్ణ, వెంకటశెట్టి, గోపాలకృష్ణ, కిరణ్ తది తరులు ప్రమా ణస్వీకారం చేశారు. కార్యక్ర మంలో జిల్లా అధ్య క్షుడు బాలస్వామి, రాము, బాబేశెట్టి, వీరేశెట్టి పాల్గొన్నారు.

‘పది’లో మెరుగైన ఫలితాలకు కృషి చేయాలి

- మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి
- కలెక్టర్ సంతోష్

చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల డిసెంబర్ 5 : పదో తరగతిలో మెరుగైన ఫలి తా లకు విద్యాశాఖ అధికారులు కృషి చేయడంతో పాటు, ఆ హార నాణ్యత పర్య వేక్షణపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలె క్టర్ సంతోష్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. కలెక్ట రేట్‌లో పదోతరగతి పరీక్షలు, గురుకులాల్లో ఫుడ్‌పాయిజన్ పై విద్యాశాఖ అధికారులు, తాసీల్దార్లతో గురువారం సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ గతంలో పదో తరగతి ఫలి తాల్లో జిల్లా రాష్ట్రంలో చివరి నుంచి రెండోవదిగా నిలిచిందని దానిని దృష్టిలో ఉం చుకొని ఈసారి పదో తరగతి ఫలి తాలపై పురోగతిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అర్థ మయ్యే రీతిలో ఉపా ధ్యా యులు బోధన చేయాలని సూచిం చారు. ప్రతి మండలంలో విద్యార్థుల క్రమశిక్షణ, హాజరు పెంచ డానికి ఒక ప్రత్యేక బృం దాన్ని ఏర్పాటు చేస్తామన్నా రు. ఉపాధ్యాయులు సమయానికి తరగతులకు హాజరుకాక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా లోని వసతి గృహాల్లో ఫుడ్‌పాయిజన్ జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంపీడీవో, తాసీ ల్దార్ వారి పరిధిలోని పాఠశాలలు, వసతిగృహాలను పరిశీ లిస్తూ ఆహారనా ణ్యతను తనిఖీ చేయాలన్నారు. విద్యార్థుల కు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. పాఠశా లలు, వసతిగృహాల్లోకి ఇతరులకు ప్రవేశాన్ని నిషేధించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా బాలికల పాఠశాలలు, వసతిగృహాలోకి ఎవరూ అనధికారికంగా ప్రవే శించకుండా పర్యవేక్షించాలన్నారు. అనంతరం సీఎం కప్ 2024 క్రీడల పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. సమావే శంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, అధి కారులు శ్యాంసుందర్, కాంతమ్మ, అబ్దుల్‌గని పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలు ధరిద్దాం

గద్వాల, డిసెంబర్ 5 : చేనేత రంగాన్ని ప్రోత్స హించేం దుకు అందరం చేనేత వస్త్రాలు ధరించి మాటల కన్నా చేతల ద్వారా మార్పును చూపించాలని కలెక్టర్ సంతోష్ సూచిం చారు. గురువారం కలెక్టరేట్‌లో ప్రజాపాలన విజయోత్స వాల్లో భాగంగా చేనేత జౌళిశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత సంబురాల కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతి థిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గద్వాల చేనేత చీరలు ప్రపం చవ్యాప్తంగా ఎంతో ఖ్యాతి పొందాయని భౌగో ళిక గుర్తింపు కూడా సాధించాయని తెలిపారు. చేనేత రంగ కార్మికులను ప్రోత్స హించేందుకు థ్రిఫ్ట్ ఫండ్, పావలా వడ్డీ పథకాల కింద రుణాలు అంద జేస్తామని తెలిపారు. జిల్లాలో చనిపోయిన 10మంది చేనేత కుటుంబాలకు చేయూత అందించేందుకు చేనేత బీమా పథకం కింద రూ.5లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తారని తెలిపారు. అంతకు ముందు కలెక్ట రేట్ ఆవర ణలో ఏర్పాటు చేసిన గద్వాల చీరల స్టాళ్లను ప్రారం భించి వాటి ప్రత్యేక డిజైన్లు చూసి కలెక్టర్ అభినందిం చారు. అనంతరం చేనేత వృత్తిలో నైపుణ్యం పొందిన చేనేత కార్మికులను, ఫ్యాషన్‌షోలో పాల్గొన్న విద్యార్థినులను, వ్యాస రచన, ఉపన్యాస పోటీల్లో గెలు పొందిన విద్యార్థులకు మె మెంటోలు, సర్టిఫికెట్లతో సన్మానించారు. అనంతరం చేనేత కార్మికులకు రూ.6లక్షల 5వేల పావలా వడ్డీ చెక్కులను అం ద జేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, జౌళిశాఖ అధికారులు గోవిందయ్య, నాగ లత, భిక్షపతి, జెడ్పీసీఈవో కాంతమ్మ పాల్గొన్నారు.

వందరోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, డిసెంబర్ 5: జిల్లాలో క్షయవ్యాధిని నివా రించేందుకు చేపడుతున్న వంద రోజుల కా ర్యాచరణ ప్రణా ళికను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదే శించారు. గురువారం జిల్లా వైద్యారోగ్య శాఖ సమావేశ మందిరంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మార్చి 24 నాటికి క్షయవ్యాధిని దేశం నుంచి పారద్రో లే దుకు భారత ఆరోగ్య శాఖ వందరో జుల కార్యాచరణ ప్రణా ళికను అమలు చేస్తుందని చెప్పారు. హైదరా బాద్ నుంచి వచ్చిన రాష్ట్ర నిపుణులు, జిల్లా మెడికల్ ఆఫీసర్లు సూపర్ వై జర్లకు క్షయవ్యాధిని ఎలా గుర్తించాలో అవగాహన కల్పిం చారు. డిసెంబర్ 7 నుంచి ఈ కా ర్యక్రమం ప్రారం భమవు తుందని ఆశ, ఏఎన్‌ఎంలు ఇంటింటికి తిరిగి కుటుంబంలో ఎవరికైనా తెమడతో కూడిన దగ్గు రావడం, జ్వరం, ఆకస్మా త్తుగా బరువు తగ్గడం, పొగ త్రాగేవారిని, మద్యపానం చేసే వారిని గుర్తించి వైద్య పరీక్షలు చేయించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీనివాస్, ఉప వై ద్యాధికారి శ్రీనివాస్, క్షయవ్యాధి అధికారి సాయినాథ్‌రెడ్డి, వైద్యులు మహేశ్, భానుకిరణ్ ఉన్నారు.

శిక్షణలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

డిసెంబర్ 21నాటికి రుణాలను గ్రౌండింగ్ చేయాలి

లబ్ధిదారులకు అంద జేస్తున్న బ్యాంకు రుణాలను డిసెం బర్ 21నాటికి వందశాతం గ్రౌండింగ్ చే యాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి బ్యాంకర్లకు ఆదేశించారు. గురువారం కలెక్ట రేట్‌లో బ్యాంకర్లతో ప్రత్యేక జిల్లాస్థాయి సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ డిసెంబర్ 21న వనపర్తి జిల్లాకు సీఎం వచ్చే అవ కాశం ఉందని, జిల్లాకు సంబంధించిన ఎంఎస్‌ఎంఈ, పీఎంఈజీపీ, స్టాండప్ ఇండియా, ముద్ర ప్రధానమంత్రి విశ్వకర్మ, సంక్షేమ శాఖ సంబంధించిన సబ్సిడీ రుణాలను లబ్ధిదారులకు సీఎం చేతులమీదుగా పంపిణీ ఉంటుంద న్నారు. 2019నుంచి దర ఖాస్తు చేసు కొని మంజూరు చేయ ని దరఖాస్తుదారులకు రుణాలు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిశోర్, నాబార్డ్ డీఎం షణ్ముకాచారి, డీఆర్ డీవో ఉమా దేవి, మూర్తి ఉన్నారు .

ప్రశ్నించే వాళ్ల గొంతునొక్కడమే ప్రజాపాలనా ?

- బీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

గద్వాల రూరల్, డిసెంబర్ 5 : కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కి వారిపై కేసుల నమోదు చేసి అక్రమ అరెస్టులు చేస్తున్నారని దీనిని పూర్తిగా ఖండిస్తున్నామని బీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్ల య్య అన్నారు. జిల్లాకేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయం లో గురువారం మాట్లాడుతూ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటికి వెళ్లిన మాజీ మంత్రి హరీశ్‌రావు, జగదీశ్వర్‌రెడ్డి, మండలి ప్రతిపక్ష నాయకులు మధుసుదనాచారి, వివేక్, ఎమ్మెల్సీ శంభుపూరి రాజు, పోచంపల్లి శ్రీనివా స్‌రెడ్డి, బీఆ ర్‌ఎస్ రాష్ట్ర నాయకులు శంకర్ నాయక్, పెద్ది సుదర్శన్, ఎర్రోళ్ల శ్రీనివాస్, దేవిప్రసాద్, కుర్వ విజయ్ కుమార్‌ను అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో రాష్ట్రాన్ని రావణకాష్టంగా మారు స్తున్నారన్నారు. అక్రమ అరెస్టులు చేస్తే ప్రభుత్వాన్ని ప్రశ్నిం చేవారు మరింత మంది పుట్టు కొస్తారన్నారు.

మెరిట్ జాబితా విడుదల

వనపర్తి టౌన్, డిసెంబర్ 5 : జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వ ర్యంలో స్టాఫ్ నర్సు, ఏఎన్‌ఎం పోస్టుల మెరిట్ లిస్టును విడు దల చేసినట్లు జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు చెప్పారు. మెరిట్ లిస్టును www.wanaparthy. telangana. gov. in వెబ్‌సైట్‌లో చూడాలని వివరాలకు 8639397082, 8555802369 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

7న ప్రజా పాలన విజయోత్సవాలు

ప్రజాపాలన విజ యోత్సవాలలో భాగంగా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 7న ప్రజాపాలన విజ యోత్సవా లు ఉంటాయని చేనేత జౌళి శాఖ ఉమ్మడి జిల్లా అధికారి గోవిందయ్య తెలిపారు. ఈ వేడుకలను జిల్లా కేంద్రంలోని కలెక్టర్ మీటింగ్ హాల్‌లో నిర్వహిస్తారని వేడుకలకు ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి హాజరవ్వనున్నట్లు చెప్పా రు. జిల్లాలోని చేనేత , జౌళి కార్మికులు చేనేత వస్త్రాలను ధరించి అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేయాలి

అమరచింత, డిసెంబర్ 5: పట్టణంలోని సర్వే నెంబర్ 582 మూడుఎకరాల వ్యవసాయ భూమిని యాజమాను లు ఎల్ల సుదర్శన్, ఎల్ల బాలస్వామి 1993ఏడాదిలో వెంచ ర్‌గా ఏర్పాటు చేసి అప్పటి మార్కెట్ ధరకు అనుగు ణంగా ప్లాట్లను విక్రయించారు. అయితే అప్పుడు కొన్నవారు కేవ లం అగ్రిమెంట్ చేసుకున్నారు కానీ రిజిస్ట్రే షన్ చేసుకోలేదు. అయితే ఇప్పుడు అమరచింత ము న్సిపాలిటీగా మారడ డంతో తమ ప్లాట్లకు హద్దులను చూపి రిజిస్ట్రే షన్ చేయా లని ప్లాట్లు కొన్నవారిని అడిగితే యజమానులు ప్రతిఒక్క రూ రూ.2లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని 30మం ది బాధితులు తాసీల్దార్ రవికుమార్, మున్సిపాలిటీ మేనే జర్ యూసు ఫ్‌కు సీపీఎం నేతలు గోపి, వెం కటేశ్‌తో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడు తూ తమ వద్ద ప్లాట్లకు డబ్బులు కట్టిన రసీదులు ఉన్నాయ ని, ప్రభుత్వ అధికారులు స్పందించి వెంచర్ యాజమానుల తో తమ ప్లాట్ల హద్దులను చూయించి రిజిస్ట్రేషన్ చేయించా లని కోరుతూవినతిపత్రం అందజేశారు. అనంతరం సీపీ ఎం నాయకులు వెంచర్‌ను పరిశీలించారు. కార్య క్రమంలో ప్లాట్ల బాధితులు నరేందర్, కాంతరెడ్డి, వెంకటేశ్ ఉన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

గద్వాల రూరల్, డిసెంబర్ 5 : మండలంలోని పూడూ రులో వీరభద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. .ఉదయం పంచామృతా భిషేకం, ఉప నయన సేవ, ఖడ్గసేవ, ప్రభోత్సవం తదితర పూజలు కార్య క్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్ర వారం స్వామివారి కల్యా ణోత్సవం, సాయంత్రం కాళమ్మ గుడి నుంచి బోనం కాగు ఊరేగింపు అనంతరం స్వామి రథోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

ఉపకేంద్రానికి మరమ్మతులు చేపట్టాలి

పశువైద్యశాల ఉప కేంద్రం ఎదుట నిరసన తెలుపుతున్న రైతులు

వడ్డేపల్లి, డిసెంబర్ 5 : మండలంలోని జూలేక ల్‌లో శిథి లావస్థకు చేరిన పశువైద్యశాల ఉప కేంద్రానికి మరమ్మతులు నిర్వహించాలని రైతులు కోరుతున్నారు. ఈ మేరకు గురు వారం భవనం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సంద ర్భంగా రైతులు మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన భవనం తో సిబ్బంది ఇబ్బందులు పడడమే కాకుండా వర్షం వస్తే గదుల్లోకి నీరు చేరి విత్తనాలు, మందులు తదితర పరికరా లు పాడైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న తాధి కారులు స్పందించి నూతన భవనం నిర్మించడంతోపాటు ప్రస్తుత భవనానికి మరమ్మతులు చేపట్టాలని కోరారు. కా ర్యక్రమంలో రైతులు రాఘవేంద్ర, రాముడు, రవి, రంగన్న, గోపాల్, వెంకట్రా ములు పాల్గొన్నారు.

పేకాటస్థావరంపై దాడులు

వీపనగండ్ల, డిసెంబర్ 5 : మండలంలోని గోపల్‌దిన్నె రిజర్వాయర్ సమీపంలో గురువారం పేకాటస్థావరం దాడి చేసి నలుగురు వ్యక్తులపై కేస్ నమోదు చేసినట్లు ఎస్సై రాణి తెలిపారు. ఆమె కథనం ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు గోపల్‌దిన్నె రిజర్వాయర్ సమీపంలోని వ్యవసాయ పొలంలో వేప చెట్టు వాద్ద పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను గు ర్తించి రూ. 9,150 స్వాధీపర్చుకున్నట్లు తెలి పారు. అనంతరం పంచనామా నిర్వహించి స్టేషన్‌కు తర లించి కేసు నమోదు చేసినట్లు జరి గిదన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

మదనాపురం, డిసెంబర్ 5 : మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శేఖర్‌రెడ్డి హెచ్చరిం చారు. గత నెల 19వ తేదీ మదనాపురం పోలీస్‌స్టే షన్ పరి ధిలో డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా అడ్డాకుల మండలం కందూరు గ్రామానికి చెందిన సాధిక్, వనపర్తి మండలం రాజనగరం గ్రామానికి చెందిన గోపాల్ మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారు. వీరిని గురువారం వనపర్తి కోర్టులో జడ్జి జానకి ముందు హాజరు పర్చగా సాధి క్‌కు మూడు రోజులు, గోపాల్‌కు ఐదు రోజులుపాటు జైలుశిక్ష విధించారు. నిందితులను మహబూ బ్‌నగర్ జైలుకు తరలించినట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలుశిక్ష

పాన్‌గల్, డిసెంబర్ 5 : డ్రంకెన్ డ్రైవ్ పట్టుబడిన ఇద్ద రిని గురువారం జిల్లా కోర్టులో హాజరు పర్చగా జడ్జి రెండు రోజుల జైలు శిక్ష పడినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. అన్నారం గ్రామానికి చెందిన సురేశ్, బీచుపల్లి ఇద్దరు మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడడంతో వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.వారిని కోర్టులో హాజరు పర్చగా జడ్జి ఒక్కొక్కరికి రూ.1000 , రెండు రోజు లపాటు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు

వడ్డేపల్లి, డిసెంబర్ 5 : రోడ్డు ప్రమాదంలో భార్యాభర్త లకు గాయా లైన ఘటన శాంతినగర్‌లో చోటు చేసుకున్నది. స్థానికులు కథనం ప్రకారం కొంకలకు చెందిన కుర్వ వెంక టస్వామి, పద్మ దంపతులు బ్యాంక్‌కు బైక్‌పై గురువారం శాంతినగర్‌కు వచ్చారు. పని ముగిం చుకొని తిరిగి వెళ్తున్న క్రమంలో జిల్లెడదిన్నెకు చెందిన యువకుడు బైక్‌పై వేగంగా వచ్చి వీరి బైక్‌ను ఢీకొట్టడంతో వారు కిందపడగా వెంక టస్వామికి కాలుకు, ఆయన భార్య పద్మ తలకు గాయా య్యాయి. స్థానికులు వెంటనే వారిని ప్రభుత్వం దవాఖా నకు తరలించి ప్రథమ చికిత్స చేయించారు.

ట్రాన్స్ జెండర్స్ సద్వినియోగం చేసుకోవాలి

గద్వాలటౌన్, డిసెంబర్ 5 : ట్రాన్స్ జెండర్స్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్లినిక్‌ను ట్రాన్స్‌జెండర్స్ సద్విని యోగం చేసుకోవాలని జిల్లా దవాఖాన సూపరిం టెండెంట్ వినోద్ అన్నారు. జిల్లా దవా ఖానలో దివ్యాంగులు, వయో వృద్ధుల, ట్రాన్స్‌జెండర్స్ వ్యక్తుల సాధికారత శాఖ, వైద్య శాఖ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్స్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు క్లినిక్‌ను ఏర్పాటు చేయగా గురువారం దానిని ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అనారోగ్య సమస్యలు, లింగ అధారిత సేవలు, లైంగి కంగా సంక్రమించే వ్యాధులకు చికిత్స అంద జేస్తారని తెలి పారు. ప్రతి గురువారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు క్లినిక్ పనిచేస్తుందని తెలిపారు. కార్యక్ర మంలో సీడీపీవో వెంక టేశ్వరి, వైద్య కళాశాల వైస్ ప్రిన్సి పాల్ నాగేశ్వరరావు, డీసీపీవో నర్సింహ, డాక్టర్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

క్లినిక్‌ను ప్రారంభిస్తున్న అధికారులు

కోర్టు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

వనపర్తి టౌన్, డిసెంబర్ 5: జిల్లా కేంద్రంలో కోర్టు సము దాయాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులను సీ ఎం రేవం త్‌రెడ్డి మంజూరు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్‌యాదవ్ , కార్యదర్శి బాలనాగయ్యలు కోరారు. సోమవారం వనపర్తి బార్ అసోసి యేషన్‌లో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ న్యాయ నిర్మాణ్ పథకంలో భాగంగా ఛీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధ్య ఆదేశానుసారం రాష్ట్రంలోని 33జిల్లా కోర్టులకు గానూ 12కోర్టులకు నూతన నిర్మా ణాలకు రూ.972 కోట్లు పరిపాలన అనుమతులు ఇచ్చారని అందులో భాగంగా జీవో నెంబర్ 597ను విడుదల చేశారని చెప్పారు. వనపర్తి కోర్టుల సమీకృత సముదాయానికి రూ.81కోట్లు అనుమ తులు ఇచ్చారని అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వనపర్తి జిల్లాలో 12కోర్టులు జూని యర్ సివిల్ కోర్టు, జిల్లా కోర్టు, ఫ్యామిలీ కోర్టు, పోక్సో కోర్టు తోపాటు న్యాయవాదుల గృహ సముదాయాలకు మొత్తం రూ.81కోట్లు పరిపాలన అనుమతలు వచ్చాయని, అం దులో కేంద్ర ప్రభుత్వం వాటా 60శాతం నిధులు విడుదల య్యాయని, రాష్ట్ర ప్రభుత్వ వాటా 40 శాతం నిధులు మం జూరు కావాల్సి ఉందన్నారు. ఈ ఏడాది ఆర్థిక సంవత్సరం మార్చి నాటికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయక పోతే వెనక్కి వెళ్లే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 12 కోర్టుల్లో వనపర్తి కోర్టుకు ప్రాధాన్యతను ఇచ్చి సీఎం , జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర ప్రణా ళికా సంఘం ఉపా ధ్య క్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డిలు ప్రత్యేక చొరవ తీసు కొని తక్షణమే నిధులు విడుదలయ్యేలా చొరవ చూపాలని కోరారు. 2020-21 ఏడాదిలో అప్పటి కలెక్టర్ శ్వేత మొహంతి , మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో వనపర్తి జిల్లాలో కోర్టుల నిర్మాణానికి 20 ఎకరాలు కేటా యించారని ఇది గొప్ప విషయమని గుర్తుచేశారు. ఒక వన పర్తి జిల్లాకే 20ఎకరాలు కేటాయించడం జరిగిందన్నారు. సమా వేశంలో సీనియర్ బార్ అసోసియేషన్ నాయకులు వనగంటి ఈశ్వర్, భర త్‌కుమార్, విజయభాస్కర్, బాల య్య, పురు షోత్తం, వేణుగోపాల్, రాంచంద్రారెడ్డి, శ్రీనివా స్, తిరుపతయ్య, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

ముగిసిన కుంభాభిషేకం

ఆలయంలో వేంకటేశ్వర స్వామికి పూజలు చేస్తున్న స్వామీజీ

మల్దకల్, డిసెంబర్ 5 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంక టేశ్వర స్వామి ఆలయంలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న కుంభా భిషేకం గురువారం పూర్ణా హుతితో ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రాలయం పీఠాధిపతి సుభుదేం ద్ర తీర్థ స్వామీజీ హాజ రయ్యారు. స్వామిజీ వేంక టేశ్వరస్వామికి పంచామృతాభి షేకం నిర్వహించిన అనంతరం ఆలయంలో ధ్వజస్తంభ, ఆలయ గోపురానికి కలశ ప్రతిష్ఠ, ముఖ్యద్వారానికి కలశ ప్రతిష్ఠ, శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ,గోపురానికి కలశ ప్రతిష్ఠ చేశారు. అలాగే పూర్ణాహుతిలో పాల్గొని స్వామీజీ చేతుల మీదుగా పరి పూర్ణం చేశారు.

ప్రతిఒక్కరూ దైవ చింతనతో గడపాలి

ఆలయంలోని స్వామివారి కల్యాణ మండపంలో మూల రాముల విగ్ర హాలకు సంస్థాన పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్వామీజీ భక్తులను ఉద్దేశించి మా ట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ దైవ చింతనతో ఉండాలని ప్రతి రోజూ భగవంతుని ధ్యానించాలని సూచిం చారు. కార్య క్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిష నర్, శ్రీనివాసరాజు, ఇన్‌స్పెక్టర్ వెంక టేశ్వరమ్మ, ఈవో పురంధర్‌కుమార్, అర్చకులు మధుసూదనాచారి, రమేశా చారి, ధీరేం ద్రదాస్, భీమసేనాచారి, సోన్ వాసు దేవాచారి, నరేశాచారి. రవిచారి, గడ్డం కృష్ణారెడ్డి, సింగి ల్‌విండో చైర్మన్ తిమ్మారెడ్డి, గట్టు తిమ్మప్ప, సీతారామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, విక్రంసిం హారెడ్డి, ప్రకాశ్‌రావు, బాబురావు, వెంకోబ రావు, నరేందర్, మధు, చంద్ర శేఖర్‌రెడ్డి, పరుశ తదితరు లు పాల్గొన్నారు.

లాభసాటి పంటలు సాగుచేయాలి

అయిజలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో జనార్దన్

పాన్‌గల్, డిసెంబర్ 5 : రైతులు లాభసాటిపంటలు సాగుచేయాలని ఏడీఏ చంద్ర శేఖర్, ఏవో రాజవర్ధన్‌రెడ్డి అన్నారు. ప్రపంచ మృతిక నేల దినోత్సవం సందర్భంగా గురువారం మండలకేంద్రంలోని రైతు వేదికలో నేలసారం, మట్టిపరీక్షలకు సంబంధించిన నమూనాలపై రైతులకు అవ గా హన క ల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులు పంటలు సాగు చేసేముందు మట్టి పరీక్ష చేయించాలని, వాటి పరీక్ష ఫలితాల ఆధారంగా పంటలు సాగుచేయాల న్నారు. కార్యక్రమంలో ఏఈవో లు అఖిల, వెంకటేశ్, శైలజ, నరేశ్, షర్మిల పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేయించాలి

అమరచింత, డిసెంబర్ 5: రైతులు విధిగా తమ భూ ముల్లో భూసార పరీక్షలు చేయిం చుకోవాలని ఏవో అరవిం ద్ సూచించారు. జాతీయ మృతిక దినోత్సవాన్ని పురస్క రిం చుకుని గురువారం మండలంలోని నందిమల్ల రైతు వేది కలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఎప్పుడు ఒకే పంటను పండించకుండా ప్రతి ఏడాది పంట మార్పిడి చేప డుతూ తమ భూముల్లో మట్టిని తీసి భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం భూసార పరీక్షలు ఎలా చేయిం చుకోవాలి.. ఎంత మట్టిని ఎక్కడెక్కడ తీసుకో వాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈ వోలు మల్లేశ్, హరితరెడ్డి, రైతులు ఉన్నారు.

భూమిని సంరక్షించుకోవాలి

అయిజ, డిసెంబర్ 5 : మానవ మనుగడ సాధించా లంటే భూమిని సంర క్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏవో జనార్దన్ పేర్కొన్నారు. గురువారం అయిజ పట్ట ణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ప్రపంచ మృతిక (నేల) దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏవో మాట్లాడుతూ అటవీ, ఖనిజ సంపదను ఇచ్చి మానవ అవసరాలను తీరుస్తుందన్నారు. సమస్త జీవకోటి నేలపై ఆధారపడి జీవిస్తున్నట్లు వివరించారు. నేల లేక పోతే మానవ మనుగడనేలేదన్నారు. అటవీ సంపదను కాపాడి భూమిని కాపాడుకోవాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఏఈ వోలు, రైతులు పాల్గొన్నారు.

నందిమల్ల రైతు వేదికలో భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో అరవింద్